# 30వ ఒలింపిక్స్ క్రీడల స్పెషల్

బహుళ ప్రాచుర్యం పొందిన అంతర్జాతీయ క్రీడోత్సవాలు ఒలింపిక్స్. ఇవి మొదట ప్రాచీన గ్రీకు నగరమైన ఒలింపియాలో ప్రారంభమయ్యాయి. గ్రీస్‌లోని మౌంట్ ఒలింపియాలో క్రీ.పూ.776 నుంచి క్రీ.శ.394 వరకు జియస్ (దైవాన్ని మించిన స్వరూపంగా గ్రీకులు భావించేవారు) గౌరవార్థం ఒలింపిక్ క్రీడలు నిర్వహించారు. కాల క్రమేణ క్రీ.శ.580 నాటికి ఈ క్రీడలు అంతరించాయి. తర్వాత రోమన్ చక్రవర్తి థియోడోసిస్ ఒలింపిక్ క్రీడలను పూర్తిగా నిషేధించాడు. ఫ్రాన్స్ దేశానికి చెందిన బారన్ పియర్రీ డీ కౌబర్టిన్ అనే నోబుల్‌మేన్ 1894లో తిరిగి ఒలింపిక్ క్రీడలను పునరుద్ధరించాడు. అంటే ఆఖరి ప్రాచీన ఒలింపిక్స్ ముగిసిన 1500 సంవత్సరాల తర్వాత నవీన ఒలింపిక్స్ ప్రారంభమయ్యాయి. 1896లో ఏథెన్స్ నగరంలో మోడర్న్ ఒలింపిక్ సీరిస్ జరిగింది. అప్పటి నుంచి ప్రతి నాలుగు సంవత్సరాలకు ఓ సారి ఒలింపిక్ క్రీడలు జరపడం సంప్రదాయంగా మారింది. 2008 చైనాలో జరిగినవి 29వ క్రీడలు.

తెల్లటి పట్టు వస్త్రంపై ఒక దానితో ఒకటి కలిసే ఉండే ఐదు వివిధ రంగుల వృత్తాలను 'ఒలింపిక్ పతాకం'గా రూపొందించారు. ఈ వృత్తాల్లో ఒక్కో రంగు ఒకొక్క ఖండాన్ని (నీలం-యూరప్, పసుపు-ఆసియా, ఎరుపు-అమెరికా, నలుపు-ఆఫ్రికా, ఆకుపచ్చ-ఆస్ట్రేలియా) సూచిస్తుంది. 1897లో ఫాదర్ డైడన్ ఒలింపిక్ నినాదాన్ని రూపొందించాడు. లాటిన్‌లో రూపొందించిన ఈ నినాదం ఇంగ్లిష్ అర్థం ''సిటియస్, ఆల్టియస్, ఫోటియస్''-'స్విఫ్టర్(ఫాస్టర్), హయ్యర్ అండ్ స్ట్రాంగర్'. ఈ నినాదాన్ని (మోటో) 1920 ఒలింపిక్ క్రీడలకు మాత్రమే ఉపయోగించారు.

30వ ఒలింపిక్స్ క్రీడలు జూలై 27 నుంచి ఆగష్టు 12, 2012 వరకు ఇంగ్లండ్ రాజధాని లండన్‌లో జరిగాయి. అలాగే పారాలింపిక్స్‌ను 29 ఆగస్టు నుంచి సెప్టెంబర్ 9 వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను దాదాపు 17 మిలియన్‌ల మంది ప్రత్యక్షంగా వీక్షించారు. పోటీ పరీక్షల్లో ప్రధాన క్రీడాంశాలు ముఖ్య పాత్ర వహిస్తుండటంతో ఒలింపిక్స్ స్పెషల్ మీకోసం..

| | |
|---|---|
| **ఒలింపిక్ సందేశం** | : జీవితంలో గెలవడం కంటే పోరాడటమే ముఖ్యం. |
| **ఒలింపిక్స్ మోటో** | : ఇన్‌స్పైర్ ఎ జనరేషన్ |
| **ఒలింపిక్ క్రీడల ఆశయం** | : వేగంగా, ఉన్నతంగా, బలంగా(Citius, Altius, Fortius) |
| **30వ ఒలింపిక్ నినాదం** | : బ్రిటన్‌ను గర్వింప చేయండి(Make Britain Proud) |
| **30వ ఒలింపిక్ మస్కట్** | : వెన్‌లాక్, మాండవెలీ |
| **30వ ఒలింపిక్ సాంగ్** | : సర్వైవల్(**రచన**-మాంట్ బెలనీ, **కంపోజర్** -న్యూస్ బాండ్) |

| | |
|---|---|
| **తొలి స్వర్ణపతకం** | : చైనా (షూటింగ్ యిసిలింగ్) |
| **అత్యధిక పతకాలు** | : అమెరికా (104 పతకాలు)(2008 లో రెండవ స్థానం) |
| **అత్యధిక పతకాలు(2వ దేశం)** | : చైనా (88 పతకాలు)(2008 లో మొదటి స్థానం) |
| **భారత్ స్థానం** | : 55 (పతకాలు 6) |

30వ క్రీడలను రెండవ ఎలిజబెత్ రాణి లండన్‌లోని స్టాట్ ఫోర్డ్ స్టేడియంలో ప్రారంభించారు. జూలై 27 న ప్రారంభమైన ఈ క్రీడలు ఆగస్టు 13 న ఘనంగా ముగింపు సంబరాలను జరుపుకున్నాయి. వీటిని నిర్వహించడానికి రూ.31,022 కోట్లు ఖర్చయిందని అంచనా. 34 వేదికలు, మొత్తం 36 రకాల క్రీడాంశాలతో 19 రోజులు పాటు జరిగాయి. అన్నీ కలిపి మొత్తం 302 పతకాల విభాగాలున్నాయి. ఈ ఆటల్లో కొత్తగా టెన్నిస్(మిక్స్‌డ్ , డబుల్), ఓనియన్ రేసింగ్, ఇన్ ట్రాక్ సైక్లింగ్, మహిళా బాక్సింగ్ వంటి వాటిని చేర్చారు. అలాగే బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ అనే రెండు అంశాలను తొలగించారు. 204 దేశాల నుంచి దాదాపు 10,500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో కేవలం 85 దేశాలు మాత్రమే పతకాలు సాధించాయి.

ఒలింపిక్స్‌లో భారత్ నుంచి 13 క్రీడాంశాల్లో 81 మంది పాల్గొన్నారు. సాధించిన పతకాలు 6. లండన్‌లో భారత బృందానికి ప్రారంభ కార్యక్రమంలో రెజ్లర్ సుశీల్ కుమార్, ముగింపు ఉత్సవానికి బాక్సర్ మేరీ కోమ్ నేతృత్వం వహించారు.

## భారత విజేతలు

| క్రీడాకారుల పేరు | పతకం | విభాగం |
|---|---|---|
| గగన్ నారంగ్ | కాంస్యం | షూటింగ్ |
| విజయకుమార్ | రజతం | షూటింగ్ |
| సైనా నెహ్వాల్ | కాంస్యం | బ్యాడ్మింటన్ |
| యోగేశ్వర్ దత్ | కాంస్యం | రెజ్లింగ్ |
| సుశీల్ కుమార్ | రజతం | రెజ్లింగ్ |
| మేరీ కోమ్ | కాంస్యం | బాక్సింగ్ |

**గగన్ నారంగ్ :** 2012 ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం అందించిన గగన్ నారంగ్‌ది హెదరాబాద్. 10 మీ. ఎయిర్ రైఫిల్ విభాగంలో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలిచాడు. ఈ పోటీలో నికోలోకాం ప్రాయాని(ఇటలీ) రజతం, ఆలిన్ జార్జి మాల్లో విరె (రుమేనియా) స్వర్ణం, సాధించారు.

**విజయ్ కుమార్ :** హిమాచల్ ప్రదేశ్‌లోని హమీపూర్ జిల్లా హర్సూర్ గ్రామానికి చెందిన విజయ కుమార్ భారత ఆర్మీలో సుబేదార్(కానిస్టేబుల్). 25 మీ. ఎయిర్ రైఫిల్ విభాగంలో 34 పాయింట్లతో క్యూబాకు చెందిన పుపోలురిస్ మొదటి స్థానం, 30 పాయింట్లతో విజయకుమార్ రెండోస్థానం, చైనాకు చెందిన డింగ్ పెంగ్ 27 పాయింట్లతో మూడోస్థానంలో నిలిచారు.

**సైనా సెహ్వాల్:** 2010లో రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న అవార్డు పొందిన సైనా ఒలింపిక్స్ బ్యాడ్మింటన్‌లో తొలి పతకం సాధించిన క్రీడాకారిణిగా ఘనత సాధించింది. మ్యాచ్ మధ్యలో మోకాలి గాయంతో ప్రపంచ రెండో ర్యాంకర్ జిన్‌వాంగ్ వైదొలగడంతో సైనాకు కాంస్యం దక్కింది. సైనా స్వస్థలం హర్యానాలోని హిస్సార్ జిల్లా. తండ్రి వ్యవసాయ శాస్త్రవేత్త కావడంతో బదిలీపై చాలా ఏళ్ల కిందటే హైదరాబాద్ రావడంతో సైనా ఇక్కడి నుంచే క్రీడాకారిణిగా తన ప్రస్థానం మొదలు పెట్టింది.

**సుశీల్ కుమార్:** ఢిల్లీకి చెందిన సుశీల్ కుమార్ రెజ్లింగ్‌లో రజతం సాధించడంతో వరుసగా రెండు ఒలింపిక్స్‌లలో రెండు వ్యక్తిగత పతకాలు సాధించిన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందాడు. 2012లో 66 కిలోల ఫ్రీ స్టయిల్ విభాగంలో రజత పతకం, 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించాడు.

**యోగేశ్వర్ దత్ (రెజ్లింగ్) :** మూడోసారి ఒలింపిక్స్‌లో పాల్గొన్న హర్యానాకు చెందిన యోగేశ్వర్ దత్ రెజ్లింగ్ 60 కిలోల ఫ్రీ స్టయిల్ విభాగంలో కాంస్యం సాధించాడు. కాంస్య పతకానికి పోటీ పడిన ఉత్తర కొరియాకు చెందిన జోంగ్ మయాంగ్ పై విజయంతో యోగేశ్వర్‌కు కాంస్యం కాయమైంది. ఫ్రీ క్వార్టర్స్ లో తడబడినా కీలకమయిన రెప్ చేజ్‌లో గెలవడంతో భారత్ ఖాతాలో ఐదో పతకం చేరింది.

**మేరీకోమ్ (మహిళల బాక్సింగ్) :** ఒలింపిక్స్‌లో మహిళల బాక్సింగ్ ప్రవేశ పెట్టిన తొలిసారే మణిపూర్ రాష్ట్రానికి చెందిన మహిళా బాక్సర్ మేరీకోమ్ కాంస్య పతకం సాధించింది. 51 కిలోల ఫ్లయ్ వెయిట్ సెమీస్‌లో బ్రిటన్ బాక్సర్ నికోలా ఆడమ్స్ చేతిలో మేరీ కోమ్ ఓడిపోవడంతో ఆమెకు కాంస్యం దక్కింది.

## పతకాల పట్టికలో మొదటి 20 దేశాలు

| జట్టు | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|
| 1.అమెరికా | 46 | 29 | 29 | 104 |
| 2.చైనా | 38 | 27 | 23 | 88 |
| 3.బ్రిటన్ | 29 | 17 | 19 | 65 |

| | | | | |
|---|---|---|---|---|
| 4.రష్యా | 24 | 26 | 32 | 32 |
| 5.ద. కొరియా | 13 | 8 | 7 | 28 |
| 6.జర్మనీ | 11 | 19 | 14 | 44 |
| 7.ఫ్రాన్స్ | 11 | 11 | 12 | 34 |
| 8.ఇటలీ | 8 | 9 | 11 | 28 |
| 9.హంగేరీ | 8 | 4 | 5 | 17 |
| 10.ఆస్ట్రేలియా | 7 | 16 | 12 | 35 |
| 11.జపాన్ | 7 | 14 | 17 | 38 |
| 12.కజకిస్తాన్ | 7 | 1 | 5 | 13 |
| 13.నెదర్లాండ్స్ | 6 | 6 | 8 | 20 |
| 14.ఉక్రెయిన్ | 6 | 5 | 9 | 20 |
| 15.న్యూజిలాండ్ | 6 | 2 | 5 | 13 |
| 16.క్యూబా | 5 | 3 | 6 | 14 |
| 17.ఇరాన్ | 4 | 5 | 3 | 12 |
| 18.జమైకా | 4 | 4 | 4 | 12 |
| 19.చెక్ రిపబ్లిక్ | 4 | 3 | 3 | 10 |
| 20.ఉ. కొరియా | 4 | 0 | 2 | 6 |

## అధిక పతకాలు సాధించిన పురుష, మహిళా అథ్లెట్లు

| దేశం | అథ్లెట్ | క్రీడ | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| అమెరికా | పెల్ప్స్, మైఖేల్ | స్విమ్మింగ్ | 4 | 2 | 0 | 6 |
| జమైకా | ఉసేన్ బోల్ట్ | అథ్లెటిక్స్ | 3 | 0 | 0 | 3 |
| అమెరికా | లోచేర్యాన్ | స్విమ్మింగ్ | 2 | 2 | 1 | 5 |
| చైనా | సున్ యాంగ్ | స్విమ్మింగ్ | 2 | 1 | 1 | 4 |
| అమెరికా | ఆండ్రియన్ నాథన్ | స్విమ్మింగ్ | 2 | 1 | 0 | 3 |

| దేశం | అథ్లెట్ | క్రీడ | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| అమెరికా | ఫ్రాంకోలిన్‌మిస్సే | స్విమ్మింగ్ | 4 | 0 | 1 | 5 |
| అమెరికా | స్కిమిట్ అల్లిసన్ | స్విమ్మింగ్ | 3 | 1 | 1 | 5 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అమెరికా | ఫెలిక్స్ అల్లిసన్ | అథ్లెటిక్స్ | 3 | 0 | 0 | 3 |
| అమెరికా | వోల్మెర్‌డానా | స్విమ్మింగ్ | 3 | 0 | 0 | 3 |
| నెదర్లాండ్స్ | క్రోమోలిడ్జ్ రనోమి | స్విమ్మింగ్ | 2 | 1 | 0 | 3 |

### గత ఒలింపిక్స్‌లో భారత ప్రదర్శన

| సంవత్సరం | ప్రదేశం | స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం | స్థానం |
|---|---|---|---|---|---|---|
| 1996 | అట్లాంటా | 0 | 0 | 1 | 1 | 71 |
| 2000 | సిడ్నీ | 0 | 0 | 1 | 1 | 71 |
| 2004 | ఏథెన్స్ | 0 | 1 | 0 | 1 | 65 |
| 2008 | బీజింగ్ | 1 | 0 | 2 | 3 | 50 |
| 2012 | లండన్ | 0 | 2 | 4 | 6 | 55 |

**ముగింపు ఉత్సవాలు:** ఇంత వరకు మూడు సార్లు ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యమిచ్చిన ఏకైక నగరం లండన్. ముగింపు ఉత్సవాల్లో 'ఏ సింఫనీ ఆఫ్ బ్రిటీష్ మ్యూజిక్' పేరిట దాదాపు 4100 మంది కళాకారులతో వేడుకలు నిర్వహించారు. నృత్య ప్రదర్శన చేశారు. జులియన్ లైడ్ వెబ్బర్ వయోలిన్ వాద్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ క్రీడల ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ సెబాస్టియన్. తదుపరి ఒలింపిక్స్ 2016లో బ్రెజిల్‌లోని రియోడి జెనిరోలో నిర్వహిస్తారు.

### మరికొన్ని విశేషాలు:

1.బంగారు పతకం బరువు 410 గ్రాములు. ఇందులో కేవలం 1.34 శాతం మాత్రమే బంగారు ఉంటుంది.

2. ఒలింపిక్స్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టిన మహిళా బాక్సింగ్‌లో ప్రతిదేశం నుంచి ఒక మహిళా బాక్సర్ పాల్గొన్నారు.

3.ప్రారంభోత్సవ వేడుకల్లో ఎ.ఆర్. రెహమాన్ 'నిమ్మా నిమ్మా' థీంతో పంజాబీ పాటను ఆలపించారు.

4. లండన్‌లో ఒలింపిక్ రిలే టార్చ్‌ని అమితాబ్ బచ్చన్ అందుకున్నాడు.

5. ఒలింపిక్స్ ప్రారంభోత్సవ సందర్భంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన జీవికా శేరి నృత్య ప్రదర్శన చేసింది.

6.100, 200, 400 మీ. పరుగు పందెంలో జమైకాకు చెందిన ఉస్సేన్ బోల్ట్ రికార్డు సృష్టించాడు. వరుసగా మూడు స్వర్ణాలు గెలిచిన తొలి స్ప్రింటర్‌గా రికార్డు నెలకొల్పాడు. 2008లో కూడా 100, 200

మీటర్లలో బోల్ట్‌దే అగ్రస్థానం.

7. లింపిక్స్‌లో పాల్గొన్న అతి పిన్న వయస్కురాలు అమెరికాకు చెందిన మిస్ ఫ్రాంక్లిన్. 17 సంవత్సరాలు మాత్రమే కలిగిన ఫ్రాంక్లిన్ ఈత పోటీల్లో పాల్గొంది.

8. ప్రారంభోత్సవంలో భారత బృందానికి సుశీల్ కుమార్, ముగింపు వేడుకల్లో మేరీ కోమ్ నేతృత్వం వహించారు.

**ఒలింపిక్స్ వివరాలు:**

| ఒలింపియాడ్ | సంవత్సరం | వేదిక | దేశం |
|---|---|---|---|
| 1 | 1896 | ఏథెన్స్ | గ్రీస్ |
| 2 | 1900 | ప్యారిస్ | ఫ్రాన్స్ |
| 3 | 1904 | సెయింట్ లూయిస్ | యూఎస్ |
| 4 | 1908 | లండన్ | గ్రేట్ బ్రిటన్ |
| 5 | 1912 | స్టాక్‌హోమ్ | స్వీడన్ |
| 6 | 1916 | బెర్లిన్ | జర్మనీ |
| 7 | 1920 | ఆంట్‌వెర్ప్ | బెల్జియం |
| 8 | 1924 | ప్యారిస్ | ఫ్రాన్స్ |
| 9 | 1928 | ఆమ్‌స్టర్‌డామ్ | నెదర్లాండ్స్ |
| 10 | 1932 | లాస్‌ఏంజెల్స్ | యూఎస్ |
| 11 | 1936 | బెర్లిన్ | జర్మనీ |
| 12 | 1940 | టోక్యో | జపాన్–హెల్సింకికి మార్చారు |
| 13 | 1944 | లండన్ | గ్రేట్ బ్రిటన్ |
| 14 | 1948 | లండన్ | గ్రేట్ బ్రిటన్ |
| 15 | 1952 | హెల్సింకీ | ఫిన్లాండ్ |
| 16 | 1956 | మెల్‌బోర్న్ | ఆస్ట్రేలియా |

| | | | |
|---|---|---|---|
| 17 | 1960 | రోమ్ | ఇటలీ |
| 18 | 1964 | టోక్యో | జపాన్ |
| 19 | 1968 | మెక్సికో సిటీ | మెక్సికో |
| 20 | 1972 | మ్యూనిచ్ | పశ్చిమ జర్మనీ |
| 21 | 1976 | మాంట్రియల్ | కెనడా |
| 22 | 1980 | మాస్కో | యూఎస్ఎస్ఆర్ |
| 23 | 1984 | లాస్ ఏంజెల్స్ | యూఎస్ |
| 24 | 1988 | సియోల్ | దక్షిణ కొరియా |
| 25 | 1992 | బార్సిలోనా | స్పెయిన్ |
| 26 | 1996 | అట్లాంటా | యూఎస్ |
| 27 | 2000 | సిడ్నీ | ఆస్ట్రేలియా |
| 28 | 2004 | ఏథెన్స్ | గ్రీస్ |
| 29 | 2008 | బీజింగ్ | చైనా |
| 30 | 2012 | లండన్ | యూకే |
| 31 | 2016 | రియో డి జెనిరో | బ్రెజిల్ |

- మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా ఆరో ఒలింపిక్ క్రీడలు జరగలేదు.
- రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా 12వ ఒలింపిక్స్ జరగలేదు. వేదికను టోక్యో (జపాన్) నుంచి హెల్సింకీ (ఫిన్లాండ్)కు మార్చారు.
- రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా 13వ ఒలింపిక్స్ కూడా జరగలేదు